శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు



**నెల్లూరు టౌన్, జనవరి 23, ప్రభాతవార్త** జాతీయ బాలికా దినోత్సవం 2024ను పురస్కరించుకుని సమగ్ర బాలల సంరక్షణ పథకం ద్వారా మంగళవారం నెల్లూరు నగరంలోని ఐటీడీఏ సమావేశ మందిరం నందు కుల సంఘ నాయకులతో బాల్య వివాహాలు నిర్మూలన అంశంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వసతి గృహ సంరక్షణ అధికారులకు కూడా మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఐటీడీఏ పీఓ డాక్టర్ రాణి మందా విశిష్ట అతిధిగా పాల్గొని ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు గిరిజన ప్రాంతాలలో ఎక్కువగా జరుగుతున్నాయని వారిలో అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండటం, చట్టాల గురించి అవగాహన లేకపోవడం తదితర కారణాల వల్ల చిన్నతనంలోనే బాల్య వివాహాలు చేసుకొని అనేక విధాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని వివరించారు. సమిష్టి కృషితో గిరిజనులకు బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించి బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందని సూచించారు. బాల్య వివాహాలు నిర్వహించేందుకు అందరం భాగస్వాములు అవ్వాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో బాలల సంరక్షణ జిల్లా అధికారి బి.సురేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు పైన సెక్షన్ 9, సెక్షన్ 11లను ఎవరైనా అతిక్రమిస్తే అలాంటి వారిపై ఎవరికి ఫిర్యాదు చేయాలి, ఎలా నిలిపివేయాలి, కేసులు ఏ విధంగా నమోదు చేయాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో పీసీపీ ఎన్డిటి గురించి నరసింహారావు విద్య హక్కు చట్టం గురించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ గురించి టి.మాధవి, జేజే యాక్ట్ 2015 గురించి జోష్ణ, పావని, ఐ.శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 60 మందికి శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారణి పరిమళ, శాంతకుమారి, అంకయ్య, శాంతి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఐసీపీఎస్, సీజేడబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల కోసం ఈనెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి



**నెల్లూరు టౌన్, జనవరి 23, ప్రభాతవార్త** 2023-24 విద్యా సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనముల మంజూరు కొరకు అర్హులైన విద్యార్థులు ఈనెల 31వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్(పీఎం యశస్వి) నందు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అన్ని మండలాల పాఠశాల, కళాశాలలో 9వ తరగతి, 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న అర్హులైన ఓబీసీ, ఈబీసీ, డీఎన్టీ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2,50,000 లోపు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునేటప్పుడు తమ గత సంవత్సరపు మార్కుల జాబితా, విద్యార్థి బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం అప్‌లోడ్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వంచే ఎంపిక చేయబడిన పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే అర్హులని కావున అర్హులైన విద్యార్థులు సంబంధిత పాఠశాల, కళాశాల ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. అదే విధంగా సంబంధిత ఐఎన్‌హెచ్ఓఐ(హెడ్ ఆఫ్ ది ఇనిస్టిట్యూట్స్, నోడల్ ఆఫీసర్), బయో మెట్రిక్ అథెంటికేషన్ చేసి తమ అభ్యర్థుల వెర్ఫికేషన్ పూర్తి చేసి ఈనెల 31వ తేదీ లోపు ఎన్ఎస్పీ పోర్టల్ ద్వారా జిల్లా బీసీ సంక్షేమాధికారి వారి కార్యాలయానికి అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. సంబంధిత సమాచారం కొరకు 9290929699, 9182394143 మొబైల్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవచ్చని ఆయన సూచించారు.

## గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లను సిద్ధం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి23,ప్రభాతవార్త** ఈ నెల 26వ తేదీన జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని,వేడుకల్లో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లను సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతధికారులను కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు.కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 75వ రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కస్తూర్భా కళాక్షేత్రంలో సాయంత్రం 5:30గంటల నుంచి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు.వేడుకల్లో పాల్గొనేవారికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని తెలిపారు.వేడుకల్లో నగరప్రజలు,జిల్లా అధికారులు,సిబ్బంది పెద్దఎత్తున భాగస్వాములు అయ్యే అధికారులంతా పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు.

## 28న జరిగే రా కదలిరా సభను విజయవంతం చేయాలి



**నెల్లూరు జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం** ఈనెల 28న జరగనున్న రా కదలిరా కార్యక్రమానికి నారా చంద్రబాబు నాయుడు నగరానికి వస్తున్న సందర్భంలో ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, జోన్-4 ఇన్‌చార్జ్ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా వారు పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి తాళ్ళపాక రమేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు. పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీదాటి రాధాకృష్ణయ్య, టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, బొమ్మి సురేంద్రరెడ్డి, బుల్లెట్ రమణ, రాచమల్లు శ్రీనివాసులురెడ్డి, తాళ్ళపాక అనూరాధ, కొండూరు పాల్‌శెట్టి, ఎమ్మెల్సీ అభ్యర్థి వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, దావా పెంచలరావు, పమిడి రవికుమార్‌చౌదరి, దొడ్డపనేని రాజానాయుడు, బొబ్బూరి వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించిన దేవానంద్‌రెడ్డి



**ఉలవపాడు,జనవరి23,ప్రభాతవార్త** ఉలవపాడు శ్రీ సాయి ఒలంపియాడ్ హైస్కూల్లో విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలను మంగళవారం డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జిమినేషన్ ఇన్‌క్యాడర్ ఆఫ్ అడిషినల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డి.దేవానందరెడ్డి,వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డితో కలిసి ఉలవపాడు శ్రీ సాయి హైస్కూల్‌ను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఎస్‌సి 2023-2024 సంవత్సరంలో శ్రీ సాయి హైస్కూల్ నందు 10వ తరగతి పరీక్షల రాయబోతున్న విద్యార్థులకు పలు సూచనలు,సలహాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదువుకోవాలని చదివిన విషయాన్ని రాయడం ఉపసంహరణ మైండ్ మ్యాపింగ్ అనే మూడు పద్దతుల ద్వారా ఎలా గుర్తుంచుకోవాలి అనే విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం పలు ప్రశ్నలు వేసి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు శేషమ్మ,ప్రిన్సిపల్ మౌనిక,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,డి.దేవానంద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## దర్గా హుండీ లెక్కింపులో కోటి దాటిన ఆదాయం

**అనుమసముద్రంపేట,జనవరి23,ప్రభాతవార్త:** ఏఎస్‌పేటలోని శ్రీహజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ దర్గా హుండీ లెక్కింపు మంగళవారం కూడా కొనసాగింది. ఈ హుండీ లెక్కింపు పూర్తయిన సమయానికి కోటి రూపాయలకు పైబడి దర్గా కు ఆదాయం వచ్చినట్లు దర్గా ఇఓ షేక్ మహ్మద్ హుసేన్ తెలిపారు. 8హుండీలు పూర్తయ్యేసరికి 1,17,12,953 రూపాయల నగదు , 5774 గ్రాముల వెండి , 15.047 మల్లీ గ్రాముల బంగారం వచ్చిందని మధ్యాహ్నం నుండి 9వ హుండీ లెక్కింపు కొనసాగుతుందన్నారు. దర్గా సజ్జాదా నషీన్ ఎస్.జి.ఎన్.హాఫీజ్‌పాషా , దర్గా ఇఓ 2 షేక్ షరీఫ్, వక్ఫ్‌బోర్డ్ స్టేట్ కార్యాలయ సూపర్నెంట్లు ఇబ్రహీం, గౌస్‌మొహిద్దీన్, నెల్లూరు, ఒంగోలు ఇన్స్‌పెక్టర్లు , ఖుదావన్, అహ్మద్‌బాషా, విఆర్‌ఒలు మీరావలి, రమణయ్య, దర్గా సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం




**నెల్లూరు అర్బన్,జనవరి23,ప్రభాతవార్త** రాష్ట్ర చరిత్రలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి వైయస్సార్ ఆసరా రుణమాఫీ నగదును 4వ విడత విజయవంతంగా విడుదల చేసి,మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఉదయం అనంతపురం జిల్లా ఉరవకొండ నుండి సీఎం జగన్మోహన్‌రెడ్డి 4వ విడత నిధులను పొదుపు మహిళల ఖాతాల్లో జమ చేశారు.నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి వర్చువల్ గా రాష్ట్రవ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,నగరమేయర్ స్రవంతి,జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,డిఆర్‌డిఎ,మెప్మా పీడీలు సాంబశివారెడ్డి,రవీంద్ర,పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2019ఏప్రిల్ 11నాటికి 7.98లక్షల మహిళా సంఘాల్లోని 78.94లక్షల అకమ్మచెల్లెమ్మల చెల్లించాల్సిన 25.571కోట్లు రుణమొత్తం 4వ విడతలో చెల్లిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి,చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతలు నిధులు విడుదల చేసి మాట నిలబెట్టుకున్నారని మంత్రి చెప్పారు.ఈ మేరకు జిల్లాలో 4వ విడత వైయస్సార్ ఆసరా నగదు 329846 మంది పొదుపు సభ్యులకు రూ.270.54కోట్లను సీఎం విడుదల చేసినట్లు చెప్పారు.ఇప్పటివరకు జిల్లాలో 4వ విడతలో 34443పొదుపు సంఘాల్లోని 329846మంది మహిళలకు 1074.39కోట్లను జమ చేసినట్లు చెప్పారు.ఎవరి ప్రమేయం లేకుండా,ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా నేరుగా వారి ఖాతాల్లో ఈ నగదును జమచేస్తున్నామన్నారు. రిలయన్స్,అమూల్ వంటి అనేక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని మహిళలను భాగస్వామ్యం చేస్తూ ఆర్థిక పురోగమనానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు.మహిళలందరూ ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని విభిన్న తరహా జీవనోపాధులు ఎంచుకుని ఆర్థిక సుస్థిరత సాధించాలన్నారు.

# ఎన్నికలకు పక్కా ప్రణాళికతో ముందస్తు ఏర్పాట్లు



**నెల్లూరు అర్బన్,జనవరి23,ప్రభాతవార్త** ఎన్నికలు సమీపిస్తుండడంతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పక్కా ప్రణాళికలతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరినారియణన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల ప్రక్రియను చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై రిటర్నింగ్,నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఎన్నిక కొత్తగానే ఉంటుందని భావించి అధికారులు ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా, నిబంధనలు అతిక్రమించిన ఎవ్వరూ కాపాడలేరని, ఎన్నికల కమిషనర్ తీసుకునే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు.మనకు అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగనున్న దృష్ట్యా ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, అధికారులందరూ బాధ్యతాయుతంగా,అప్రమత్తంగా ఎన్నికల విధులను నిర్వహించేందుకు సిద్ధం కావాలన్నారు.ప్రధానంగా 17అంశాలను పాటించాలన్నారు. మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్, ట్రైనింగ్ మేనేజ్‌మెంట్,మెటీరియల్ మేనేజ్‌మెంట్, ట్రాన్స్‌పోర్టు మేనేజ్‌మెంట్, కంప్యూటరైజేషన్, ఐటీ, స్వీప్, శాంతిభద్రత,ఇవీఎం మేనేజ్‌మెంట్, మోడల్‌కోడ్ ఆఫ్ కాండక్ట్,ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, బ్యాలెట్ పేపర్,పోస్టల్ బ్యాలెట్, మీడియా, కమ్యునికేషన్ ప్లాన్,ఎలక్ట్రోల్‌రోల్స్,కంప్లయింట్స్ పరిష్కారం,ఓటర్ హెల్ప్‌లైన్ విభాగాలకు సంబంధించి నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.అధికారులందరూ ఆర్‌వో బుక్‌ను ఖచ్చితంగా చదివి ఎన్నికల సంఘం నిబంధనలను అవగాహన చేసుకోవాలన్నారు. నామినేషన్ గదులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చే గదుల విశాలంగా అన్ని సౌకర్యాలు కలిగి ఉండేలా చూసుకోవాలని, మంచి భోజనం, తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. రిటర్నింగ్,నోడల్ అధికారులు వారికి అవసరమైన సిబ్బందిని ముందుగానే సమకూర్చాలని సూచించారు. అధి కారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్‌మర్మత్, కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాధరి, డిఆర్‌వో లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజనాసింహ పాల్గొన్నారు.

# రైతులకు మంత్రి కాకాణి క్షమాపణ చెప్పాలి



**మనుబోలు, జనవరి 23, ప్రభాతవార్త** దేగపూడి, బండేపల్లి లింకు కాలువ ఆరు నెలల్లో పూర్తి చేస్తానని చెప్పి చేయనందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని టీడీపీ ప్యాలెట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని కాగితాలపూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన భవిష్యత్తు కార్యక్రమానికి ఆయన విచ్చేసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీలో మీడియాతో మాట్లాడుతూ తాను రూ.23.50 కోట్లతో దేగపూడి లింకు కాలువను ప్రారంభిస్తే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎన్నికల్లో గెలిచి ఆరు నెలల్లో పూర్తి చేస్తానని చెప్పి గెలిచాడని, ఇంత వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయావని నిలదీశారు. ఆనాడు నీవు చెప్పిన వీడియో, క్లిప్పింగ్‌లు తన వద్ద ఉన్నాయని సోమిరెడ్డి గుర్తు చేశారు. రైతులకు ఈ పనిచేయనందుకు మంత్రి బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చెర్లోపల్లి గ్రామంలో కావేరి సీడ్స్ పంపిణీ నకిలి విత్తనాలు విక్రయిస్తుంటే వ్యవసాయ మంత్రివి అయి ఉండి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. అలాగే సోమశీల జలాశయం నుండి తెలుగుగంగ ప్రాజెక్టు నుండి తాను తాగునీటి కోసం ప్రశ్నిస్తే ఎస్ఈకి ఫోన్ చేసి అడిగితే సాగు నీరు ఇచ్చారని సోమిరెడ్డి చెప్పకొచ్చారు. మేము అడిగితేనా నీళ్ల ఇచ్చేదని ప్రశ్నించారు. కండ్లేరు ఆయకట్టు రైతుల హక్కు ఉన్నప్పటికి ఎందుకు సాగునీరు ఇవ్వకుండా ఉన్నావని ప్రశ్నించారు. అల్టీమేట్‌గా మరో అవకాశం లేదని, రైతులకు భేషరుతుగా క్షమాపణ చెప్పాలని మళ్లీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డికి ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడిచర్ల వెంకట రమణారెడ్డి, చల్లగిరి చిట్టిబాబు ఘనస్వాగతం పలికారు. ఆ గ్రామ వైకాపా నాయకులు ఎడిచర్ల శ్రీనివాసులురెడ్డి 15 కుటుంబాలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే వాలంటీర్ కూడా తెలుగుదేశం పార్టీలో చేరడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు అడపాల సతీష్‌రెడ్డి, వి.కిరణ్, చెముడుగుంట మోహన్, చెముడుగుంట సురేష్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఎం.చంద్రారెడ్డి, గుమ్మా రవి(చిన్నప్పయ్య), కే.శివయ్య, దాసరి రామచంద్రయ్య, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, కరియావుల మధునాయుడు, ఏలూరు కోదండ రామిరెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, సాని వెంకటరమణయ్య, దండు చంద్రశేఖర్‌రెడ్డి, రావుల అంకయ్య, శివుడు రాజాగౌడ్, యాళ్ళ యానాది నాయుడు, కలికి రమేష్ రెడ్డి, సర్వేపల్లి శివకుమార్, మామిడి ప్రసాద్, నువ్వురు సుధాకర్‌రెడ్డి, మానుగుంట సుధాకర్‌రెడ్డి, చిత్తవరపు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాహన డ్రైవర్ల యజమానులకు అవగాహన సదస్సు



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి23,ప్రభాతవార్త** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహన సమర్థ్య పరీక్ష ధృవీకరణ కేంద్రం(ఎఫ్‌సిస్టేషన్) గొలగమూడి రోడ్డు నందు పలురకాల వాహనా డ్రైవర్ల యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రాంతీయ రవాణాశాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ముఖ్యంగా ఆటో డ్రైవర్లు క్రమశిక్షణ లేకుండా వాహనాలు రహదారులపై నిర్దిష్ట పార్కింగ్ లేకున్నప్పటికీ అవుతున్నారని తెలిపారు.క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ అటోవారికి అవసరం అని ఈ సందర్భంగా తెలియజేశారు.అధిక పరిమితికి మంచి ప్రయాణికుల్ని తీసుకుని వెళ్లడం కూడ రహదారి భద్రత దృష్టా సరిఅయిన పద్దతి కాదని వివరించారు.ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి బాలమురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి నాలుగు నిమిషాలకు భారతదేశంలో ఒక మరణం సంభవిస్తుందని ప్రమాదాల,మరణాల సంఖ్య గణనీయంగా తగ్గించడానికి కేవలం ప్రభుత్వశాఖలదే బాధ్యత కాకుండా ప్రతి వాహనదారుడు తమ బాధ్యతను గుర్తెరగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సమాజాన్ని మన కుటుంబంగా భావించి రహదారిలో ప్రమాదం జరగకుండా సరక్షితంగా డ్రైవింగ్ చేయాలని,ప్రమాదం జరిగినప్పుడు సత్వరమే మన బాధ్యతగా స్పందించి 108కు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా వాహన యజమానులు రహదారిలో ఇతర డ్రైవర్ల ప్రవర్తన వలన ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో స్పష్టంగా వారి ఆవేదనను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మోటార్‌వాహనాల తనిఖీ అధికారి కార్తీక్ పవన్‌కుమార్,సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి స్వప్నిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గంలో 7,391 ఎకరాల భూ పంపిణీ పూర్తి



**తోటపల్లిగూడూరు, జనవరి 23, ప్రభాతవార్త** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. టీడీగూడూరు ఎంపీడీఓ కార్యాలయంలో 18 మంది రైతులకు అసైన్మెంట్ భూములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో మొదటి విడతలో 5,445 మందికి 6,615 ఎకరాల భూమిని పంపిణీ చేశామని తేల్చారు. రైతుల విజ్ఞప్తులు, వారు సాగు చేసుకుంటున్న వివరాలను సేకరించి నేటికి 7,391 ఎకరాల భూ పంపిణీ పూర్తి చేశామన్నారు. మరో 1,077 ఎకరాల భూమి వివరాలను సిద్ధం చేసి ఇన్‌ఛార్జ్ మంత్రి ఆమోదం కోసం పంపియున్నామని, ఒకటి, రెండు రోజుల్లో వారి ఆమోదం పొందిన తరువాత మొత్తంగా దాదాపు 8,400 ఎకరాల భూమిని సర్వేపల్లి నియోజకవర్గంలో పంపిణీ చేసే విధంగా కార్యచరణ రూపొందించామన్నారు. సుధీర్ఘంగా అపరిష్కృతంగా ఉండి, రైతులు సాగు చేసుకుంటున్న సీజేఎఫ్ఎస్ భూములను డిఫామ్ పట్టాలుగా మార్చి వారికి అందజేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే చిన్న చెరుకూరు గ్రామంలో 110 ఎకరాలకు డి ఫామ్ పట్టాలు ఇచ్చేందుకు సిద్ధం చేశామని, వాటిని త్వరలో ఆ గ్రామంలోని లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. మేత పోరంబోకు భూములకు సంబంధించి ప్రభుత్వానికి నివేదించామని, వాటికి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా ఉత్తర్వులు రావాల్సి ఉందన్నారు. వివిధ పోరంబోకు భూములను సాగు చేసుకుంటున్న వాటికి సంబంధించి అందజేసిన పట్టాలలో కూడా ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్లకు, జాయింట్ కలెక్టర్లకు సూచించామని స్పష్టం చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇంకనూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, ఎంపీడీఓ ప్రత్యూష, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పీటీసీ ఎంబేటి శేషమ్మ, వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రెసిడెంట్ కే.హరిశ్చంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ తొలగించి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



**చేజర్ల జనవరి 23 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని మాముడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం ప్రభుత్వం సిపిఎస్ ను తొలగించి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నల్లబ్యాడ్జిలు ధరించి ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతు ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగస్తుల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. పాతపెన్షన్ విధానం అమలు చేసి పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా స్పందించి ఉద్యోగస్తుల డిమాండ్‌ని నెరవేర్చాలని వారు కోరారు.

## అరుణాచల్ మాజీస్పీకర్‌ని కలిసిన గంజం



**బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త :** అరుణాచల్ ప్రదేశ్ మాజీ స్పీకర్ ఎం.పి శ్రీనాభం రేబియా ని బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన బిజెపి జిల్లా అధికారప్రతినిధి గంజం పెంచలప్రసాద్ కలిసి ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యనరకమంలో ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి మహిమలూరు సతీష్, యువమోర్చ జిల్లా కార్యదర్శి మహిమలూరు సతీష్, యువమోర్చ ఆర్‌టిఐ సెల్ కన్వీనర్ పెళ్లకూరు ప్రకాష్, మండల ఉపాధ్యక్షులు నిడిగల్లు శ్రీదర్, పాడేటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి 20 వేల ఆర్థిక సహాయం అందజేత



**చేజర్ల జనవరి 23 ప్రభాతవార్త :** చేజర్ల మండలం ఎన్‌వి కండ్రిక గ్రామానికి చెందిన ఇదుపులపాయాలో బిటెక్ చదువుకుంటున్న విద్యార్థినికి చేజర్ల మండలం యుటిఎఫ్‌శాఖ ఆద్వర్యంలో మంగళవారం 20 వేల రూపాయాలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా పేద విద్యార్థి అయిన ఎస్ఎస్ పుష్పలతకు యుటిఎఫ్ మండలశాఖ బిటెక్ కోర్సు పూర్తి అయ్యే వరకు ఆర్థిక సహాయం 20 వేలు అందజేస్తామని మాట ఇవ్వడంతో ప్రతి ఏడాది 20 వేల రూపాయాలు నగదు అందచేస్తున్నారు. ఈనగదు ఎంఇఒ కళాదర్, మస్తానయ్య, చేతులు మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మాదాల రవిబాబు, వెంకట కృష్ణారెడ్డి ,రమణయ్య, వెంకటేశ్వర్లు, షకిలా ,బుజ్జయ్య, నరహరి, రాఘవేంద్ర తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువతరం నాయకులకు మార్గదర్శకుడు లోకేష్



**వింజమూరు,జనవరి23,ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ,యువనాయకుడు నారా లోకేష్ నేటి యువతర నాయకత్వానికి మార్గదర్శకుడని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం నారా లోకేష్ 41వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో అశేష జనవాహిని మధ్య భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నారా లోకేష్ ఆత్మసంకల్పంతో ప్రజల శక్తిగా నవతరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నేటి రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం ప్రజా గళమైందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు సంభవించాయన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశంపార్టీ విజయఢంకా మ్రోగిస్తుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అవినీతి, అరాచక పాలనలో బాధ్యతలు ఎదురుచూస్తున్న సమయంలో 226రోజులు 3132కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పించి ప్రభుత్వంపై ప్రజల పక్షాన పోరాడిన నేత నారా లోకేష్ అన్నారు. 5కోట్ల మంది ఆంధ్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు ప్రతిభింభిస్తూ ప్రజలను నేటికీ చైతన్యం చేస్తున్నాడన్నారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేసిన 3వేల మంది కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన 150మంది క్రీడాకారు లకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయక లు సుబ్బానాయుడు, కాకర్ల వెంకట్, ఇతర నాయకులు పాల్గొన్నారు.


## వింజమూరులో లోకేష్ జన్మదిన వేడుకలు



**వింజమూరు,జనవరి23,ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలోని టిడిపి నాయకులు మంగళవారం టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్,పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ , ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్ ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టిన రోజు వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గొంగటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సుమారు 3వేల కిలోమీటర్ల పైచిలుక పాదయాత్ర చేసి ప్రజల నీరాజనాలు అందుకున్నారన్నారు. యువతకు దిశ,నిర్దేశం చేస్తూ మార్గ దర్శకంగా నిలిచాడన్నారు. నేటి యువత నారా లోకేష్‌ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా 2024 ఎన్నికల్లో బరిలో నిలుస్తున్న బొల్లినేని వెంకటరా మారావును నియోజకవర్గ ప్రజలు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, యువనాయకులు సుదర్శన్‌రెడ్డి, నాయకులు మంచాల శ్రీనివాసులునాయుడు, తిరుపతాచారి, షేక్ ఖాజావలి, షేక్ బాదుల్లా, ఎరుకల నాయుడు , వై.శ్రీనివాసులునాయుడు, పి.మాల్యాద్రినాయుడు, చావా మహేంద్ర , చెన్నుపాటి ప్రసాద్ , కెవిఎస్‌నాయుడు, గురజాల వాసునా యుడు, కొండపల్లి వెంకటే శ్వర్లు, రామ్మోహన్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలు పరిశీలన

**సైదాపురం, జనవరి 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గిద్దలూరు, పనసారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న వరి పంట పొలాలను రైతులతో కలిసి మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ పంట పొలాల్లో అక్కడక్కడ



జింక్ లోపం గమనించడం జరిగిందని, రైతు సోదరులు జింక్ ఎన్ఐ 5ఎంఎల్ ఒక లీటరు నీటికి కలిపి స్ప్రే చేసుకున్నట్లయితే ఆ లోపాన్ని నివారించుకోవచ్చని రైతులకు సూచించారు. ఆమె వెంట వ్యవసాయ సహాయకుడు మస్తాన్, రైతులు ఉన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**సైదాపురం, జనవరి 23, ప్రభాతవార్త :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన సైదాపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగు యువత అధ్యక్షులు పద్దాల కిరణ్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రమణయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం రాజు, మస్తాన్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, వెంకటేశ్వర్లు రెడ్డి, దశయ్య నాయుడు, సురేంద్ర, రాజశేఖర్‌రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలినేనిపాలెం టీంకు 'ఆడుదాం ఆంధ్రా'



**వలేటివారిపాలెం జనవరి 23, ప్రభాతవార్త :** క్రీడాకారుల కృషి ప్రశంసనీయమని పోలినేనిపాలెం సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి అన్నారు. విజేతలైన క్రీడాకారులను ఆమె ప్రశంసించారు. మండలస్థాయిలో ప్రభుత్వం నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్రా' క్రికెట్ టోర్నమెంటులో విజేతగా పోలినేనిపాలెం టీం ఎంపికైంది. ఈ మేరకు అధికారులు క్రీడా కిట్‌ను ఈ బృందానికి కేటాయించారు. ఈ కిట్‌ను సర్పంచ్ అమరేశ్వరి చేతులమీదుగా పోలినేనిపాలెం సచివాలయంలో క్రీడాకారులుకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. మండలస్థాయిలో తమ గ్రామ టీం విజేతగా ఎంపికకావడం హర్షణీయమన్నారు. క్రీడాకారులను 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రోత్సహించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వీఆర్వో అంజలి, ఇంజనీరింగ్ అసిస్టెంటు నరసింహారావుతోపాటు పలువురు గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకులు



**కొడవలూరు జనవరి 23 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి, సంక్షేమం రెండు చక్రాలు అని కోవూరు టీడీపీ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వెల్లడించారు. కొడవలూరు మండలం నార్త్‌రాజుపాలెంలో పిఎస్ఆర్ కళ్యాణమండపం నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలోయువగళం సారథి, జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిది రాష్ట్ర తెలుగుయువత ప్రధానకార్యదర్శి, టీడీపీ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకన్తలు, నందమూరి అభిమానులు 'జై తెలుగు దేశం- జై నారా లోకేష్ బాబు' అంటూ చేసిన హర్షద్వానాల మధ్య పండుగవాతావరణంలో పోలంరెడ్డి దినేష్ రెడ్డి కేక్ కట్ చేసిన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రిగా ఉన్నప్పుడు కోవూరు నియోజకవర్గంఅభివృద్ధికి, అపారనిధులను ఇవ్వటానికి కృషి చేశారని, తెలుగు దేశంపార్టీ లక్ష్యం ఒక్కటే. అది అన్ని రాష్ట్రాలలో ఆంధ్రరాష్ట్రం ముందు ఉండాలి, అది సాధించాలంటే మహిళలను గౌరవించాలి, అన్నిరంగాలలో మహిళలను ప్రోత్సహించాలన్న నారా లోకేష్ సంకల్పంనకు మనం అందరం సాకారంచేయాలని ఈ సందర్భంగా నాయకులను, కార్యకర్తలను కోరారు. అనంతరంకోవూరు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు తరఫున నారాలోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి చెముకుల కృష్ణచైతన్య, చెక్కా మదన్, కోడూరు బుజ్జిరెడ్డి, కోడూరు సుధాకర్‌రెడ్డి, కేతువెంకటరమణ రెడ్డి,నాశం ప్రసాద్, చెముకుల వెంకయ్య, నాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహిం చారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్య క్రమా లను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఉభయకర్తలుగా జనార్ధనం నాగరాజాచార్యులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## ఆత్మీయ సమావేశం నిర్వహించిన బిజెపి నాయకులు రమేష్‌రెడ్డి



**ఉదయగిరి,జనవరి23,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామం ఎస్సీకాలనీలోని మహిళలతో ఉదయగిరి నియోజకవర్గ బిజెపి నాయకులు ముడమాల రమేష్‌రెడ్డి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్ ఆర్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లోని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోడానికి తగిన సహాయ సహకారాలు పౌండేషన్ ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు మాట్లాడుతూ 22వ తేదీ ఉదయగిరిలో జరిగిన ఆయోధ్య బాలరామ ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఉదయగిరిలో జరిగిన కార్యక్రమాలను ముందుండి నడిపించిన రమేష్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారికి సకల ఏర్పాట్లు చేసిన రమేష్‌రెడ్డి లాంటి నాయకులు పార్టీకి ఎంతో అవసరమన్నారు. దేవాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు, ముఖ్యంగా మహిళలు అత్యధికంగా పాల్గొన్నారని, ఈ కార్యక్రమం ఘనంగా విజయవంతమవడానికి ముందుండి నడిపించిన ప్రతిఒక్కరికి ప్రత్యేకకృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లోని మహిళలు తనకు నేరుగా ఫోన్ చేసి వారు ఆర్థికంగా నిలదొ క్కుకోవడానికి ఎలాంటి సహాయమైనా కోరవచ్చునని ఈ సందర్భంగా తెలిపారు.

## అంధుల పాఠశాలలోనే లోకేష్ జన్మదిన వేడుక



**నెల్లూరు టౌన్ జనవరి 23, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిల ఆదేశాల మేరకు నగరంలోని దర్గామిట్టలోని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న విశ్వభారతి అంధుల పాఠశాలలో 27వ డివిజను కార్పొరేటర్ భీమినేని మురహరి, పురుషోత్తంయాదవ్‌లు కేకును కట్‌చేసి విద్యార్థిని, విద్యార్థులకు దుప్పట్లు, రొట్టెలు, పండ్లు, బిస్కట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉప్పు భాస్కర్, రమణయ్యనాయుడు, దువ్వూరు సోమశేఖర్‌రెడ్డి, సాజిద్, అరవింద్, మోహన్, భరత్‌కుమార్, శీను, భాస్కర్, పఠాన్ జాఫర్‌ఖాన్, శ్రీకుమార్, రూపక్‌పరదేశీ, ప్రసాద్, మణికంఠ, సుభాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కేఏటీ పరీక్షల్లో సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు



**నెల్లూరు,జనవరి23 ప్రభాతవార్త-విద్య :** ఇటీవల జాతీయస్థాయిలో నిర్వహించిన కేఏటీ పరీక్షల్లో నగరంలోని స్థానిక వనంతోపు సెంటర్‌లోని శ్రీచైతన్య పాఠశాల ప్రధానశాఖ విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన చిన్నారులకు స్థానిక పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వి.కల్పన మాట్లాడుతు తమ పాఠశాల నుండి 79మంది ఈ పరీక్షలకు హాజరుకాగా అందులో 61మంది లెవెల్-2 ఎంపిక కావటం జరిగిందన్నారు. 6మంది విద్యార్థులు నగదు పురస్కారాలు అందుకోగా మరో 24మంది బంగారు పతకాలు, సర్టిఫికేట్స్‌ను అందుకుని ప్రతిభ కనపరచటం జరిగిందని ఇది తమకెంతో గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో కూడా వీరు మరిన్ని విజయాలు సాదించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్, ఆంజనేయులు, వెంకటేష్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుని సేవలో ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి



**పెంచలకోన(రాపూరు), జనవరి23ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని మంగళవారం వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి దర్శించు కున్నారు. కోనకు వచ్చిన ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిరు. అనంతరం అనం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి,శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు,శ్రీ అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి స్వామి వారి ఆస్థాన మండపంలో ఆలయ వేదపండితులు ఆయనకు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు.

## రాపూరులో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**రాపూరు,జనవరి23ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం రాపూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకోని నేతలు కేక్ కట్ చేసినాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పట్టణంలోని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ తమ పార్టీ యువనాయకుడు నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రతో రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో పార్టీ విజయం సాదించి ముఖ్యమంత్రిగా తిరిగి నారా చంద్రబాబు నాయుడు భాద్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆయన సారధ్యంలో రాష్టం తిరిగి అభివృద్ధి పథంలో నడుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలపార్టీ ఆద్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి,తిరుపతి పార్లమెంట్ టిడిపి నేతలు కోండ్లపూడి రాఘవ రెడ్డి,పచ్చిగళ్లరత్నం,నాయకులు శ్రీపురం రాజా, పరంధామి రెడ్డి, సంకల పాపయ్య, డాక్టర్ వేణుగోపాల్, బోమ్మిరెడ్డి రవీంద్రా రెడ్డి,లక్కాకుల బాస్కర్,దశయ్య, జనసేన వీర మహిళ కోండాపురం కస్తూరి, పలువురు గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## సిద్దవరం ఎంపీపీ ఎస్‌లో సుబాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి



**సిద్దవరం(రాపూరు),జనవరి23ప్రభాతవార్త :** మండలంలోని సిద్దవరం ఎంపీపీ ఎస్ మెయిన్ పాఠశాలలో మంగళవారం నేతా జీ సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భ ంగా ఆయనకు ఘన నివాళుల ర్పించారు .ఆయన చిత్రపఠానికి పూలమాల వేసి విద్యార్థులు,ఉపాధ్యాయులు నివాళు లర్పి ంచారు. పాఠశాల ప్రధానోపాధ్యా యుని షకీలా మాట్లాడుతూ 1897 జనవరి 23 నజానకీ నాథ్ బోస్,ప్రభావతి దంపతులకు 9వ సంతాన ంగా సుభాష్ చంద్రబోస్ జన్మించారన్నారు. 1937లోఎమిలీ శంకెల్‌తో ఆయనకు వివాహం జరిగింద న్నారు. స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ ఒక వైపు అహింసావాదంతోస్వాతంత్రం కోసం పోరం చేస్తుంటే, సుభాస్ చంద్రబోస్ మాత్రం సాయిధ పోరాటం ద్వారానే బ్రిటీషు వారిని తరిమికోట్టవచ్చని ఆధిశగా పోరాటం చేసిన గోప్పయోధుడని పేర్కోన్నారు. బ్రీటీష్ వారీ బానిసత్వం నుండి భారతీయలను స్వేచ్ఛగా జీవిం చేందుకు అలుపెరగని పోరాం చేసిన మహానాభావుడు సుభాస్ చంద్రబోస్ అన్నారు. 1945 ఆగష్టు18వ తేదిన ఆ మహావిరుడు విమాన ప్రమాదంలో తైవాన్ పరిసర ప్రాంతాలలో మృతి చెందాడని భావించా రనిఆమె తెలి పారు. ఆయన మరణం ఇప్పటికి కూడా ఒక రహస్యంగా మిగిలిపోయిందన్నారు. ఆయనను స్ఫూర్తి గాతీసు కోని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా రాపూరుకు చెందిన షపి విద్యార్డులకు చాక్‌లెట్‌లు పంపిణీ చేశారు.

## విదులలో చేరిన అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు

**రాపూరు,జనవరి23ప్రభాతవార్త :** తమ డిమాండ్లు తీర్చలని గత 45 రోజులుగా విధులు బహిష్కరించి ధర్నాలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు మంగళవారం వీధులలో చేరారు. సోమవారం రాత్రి ప్రభుత్వం వారితో జరిపిన చర్చలుసఫలం కావడంతో వారు తిరిగి విధులలో చేరారు. రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో మొత్తం 238 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు,మినీ అంగన్ వాడీ కార్యకర్తలు విధులలో చేరారన్నారు. 205మంది సహయకులు కూడా విధులకు హాజరైనట్లు ఆమె తెలిపారు. బుదవారం నుండి ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలు యాధావిధిగాపనిచేస్తాయని ఆమె తెలిపారు. ఈ మేరకు అందరూ అంగన్‌వాడీ కార్యకర్తలు తమ కార్యలయంలో జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారని తెలిపారు.

## ఉదయగిరిలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ఉదయగిరి,జనవరి23,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ జాతీయ యువనాయకులు నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను ఉదయగిరి టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెంచలబాబుయాదవ్‌పాల్గొన్నారు. భారీ కేక్‌ను కట్‌చేసి బాణాసంచాలతో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో చంచల్‌బాబు యాదవ్ మాట్లాడుతూ నారా లోకేష్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని,రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని ముందుడి నడిపించే విజన్ ఉన్న నాయకుడు అవుతాడన్నారు. నారా లేకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్రతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని,కనుచూపు మేరలో కూడా దీటైన నాయకుడు లేడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్ఎఫ్ నాయకులు చింతనబోయిన శివకృష్ణయాదవ్,గూడూరు వెంకటేశ్వర్లు,నల్లిపోగు రాజా,బొజ్జా నరసింహులు,నల్లిపోగు నరసింహులు,అంబటి మస్తాన్,మైనార్టీ నాయకులు రియాజ్,సందానీ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకున్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మండలపార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య ,జిల్లా బిసి నాయకులు బత్తల హరికృష్ణ, వింజం రామానాయుడు మాట్లాడుతు నారా లోకేష్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన కాంక్షించారు. యువగళం పాదయాత్రను అద్బుతంగా పూర్తి చేశారని, రానున్న ఎన్నికలలో టిడిపి తప్పకుండా అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తాళ్ల నరసింహస్వామి, బండ్ల కొండయ్య, దుగ్గిశెట్టి హరినాద్, వింజం మహేష్నాయుడు, కిషోర్, సాయి, శివకుమార్, సతీష్, చిలకాబాలకుమార్, మైనార్టీనాయకులు అహ్మద్, షబ్బీర్, మొహుద్దీన్, వాణిజ్య విభాగం నాయకులు సొల్లేటిప్రభాకర్, తెలుగుయువత నాయకులు దశరద్, పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు



బిట్రగుంట, జనవరి 23 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు శారద అధ్యకతన పూర్వవిద్యార్థి వై.రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ సైనికులు అర్బుతరాజ్, నారాయణ, విజయప్రతాప్, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**బిట్రగుంట, జనవరి 23 ప్రభాతవార్త** బోగోలు మండల టిడిపి కార్యాలయంలో మంగళవారం మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి నారా లోకేష్‌కు పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కోడూరు వెంకటేశ్వరరెడ్డి, ఎర్రం వెంకటేశ్వరరెడ్డి, కాంద్ర రఘు రామయ్య, లేళ్లపల్లి సుధీర్‌బాబు, అన్నంగి ఆదిశేషయ్య, పైడి హర్ష తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుడికి ఘన నివాళి



**బిట్రగుంట, జనవరి 23 ప్రభాతవార్త** బోగోలు మండలం చెంచులక్ష్మీపురం గిరిజన కాలనీలో నివాసం వుంటున్న పొట్లూరి పోలయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌రావు సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు పోలయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## హ్యాపీ బర్త్‌డే టు నారా లోకేష్ అన్న నినాదాలతో హోరెత్తిన టిడిపి కార్యాలయం



**కావలి, జనవరి 23 ప్రభాతవార్త** హ్యాపీ బర్త్‌డే టు నారా లోకేష్ అన్న నినాదాలతో కావలి టిడిపి కార్యాలయ ప్రాంగణం మంగళవారం హోరెత్తింది. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. మా యంగ్ లీడర్ నారా లోకేష్ నిండు నూరేళ్ళతో, సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు. వచ్చే ఏడాది టిడిపి అధికారంలో మంత్రి పదవిలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని నినాదాలు చేశారు. కావలి ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచి పెట్టారు. నారా లోకేష్ జన్మదిన వేడుకల్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ ఇన్‌చార్జ్ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, కాకి ప్రసాద్, మంచాల ప్రసాద్, దేవకుమార్ మాదిగ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మె విరమణ...సిఐటియు విజయోత్సవ ర్యాలీ

**కావలి, జనవరి 23 ప్రభాతవార్త** అంగన్వాడీలు, హెల్పర్ల డిమాండ్లలో కొన్ని ఆమోదించడం, మరికొన్ని వాటికి హామీ ఇవ్వడంతో అంగన్వాడీలు మంగళవారం సమ్మెను విరమించి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో కావలి జాతీయ రహదారిపై విజయోత్సవ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేపట్టి 42 రోజులు. ఈ విజయోత్సవ ర్యాలీలో సిపియం నాయకులు పసుపులేటి పెంచలయ్య, జి.మధుసూదన్‌రావు, పి.తిరుపాలు, సిఐటియు నాయకులు నరహరి, వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, అంగన్వాడీ నాయకులు రఘురావమ్మ, సుభాషిణి, విజయలత, వజ్రమ్మ, టి.సౌజన్య, కళావతి, జయంతి, తదితరులు పాల్గొని మాట్లాడారు. పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రానున్న రోజులలో సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరికలు చేశారు.

## సంగంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**సంగం జనవరి 23 ప్రభాతవార్త** సంగంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు కేకున్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అద్యక్షులు గుళ్ళపల్లి శ్రీనివాస్ యాదవ్, బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పట్టుదల గల నాయకుడని వారు ప్రశంసించారు. యువగళం పాదయాత్ర పూర్తి చేసి ప్రజల మనస్సులో మంచి స్దానాన్ని పొందారని అన్నారు. త్వరలో రానున్న ఎన్నికలలో టిడిపి తప్పకుండా విజయం సాధిస్తుందని అన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కోటు కరుణాకార్‌రెడ్డి, కాకు వెంకటేశ్వర్లుయాదవ్, ఉక్కాల శ్రీనివాసులు, శ్రీనివాసులునాయుడు, ఆత్మకూరు నియోజకర్గం మహిళా అద్యక్షరాలు మంజులానాయుడు, మెట్టు విజయకృష్ణారెడ్డి, బాబు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## నేతాజీ సుభాష్‌చంద్రబోస్ యువతరానికి ఆదర్శం

**కావలి, జనవరి 23 ప్రభాతవార్త** స్వాతంత్ర సమరయోధులు, త్యాగశీలి సుభాష్‌చంద్రబోస్ యువతరానికి ఆదర్శమని లోక్అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి ముసునూరు గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలకొండారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నేతాజీ బెంగాల్ రాష్ట్రంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించారన్నారు. బ్రిటీష్ పాలకుల దగ్గర ఉద్యోగం చేశారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అశువులు బాసిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, యానాది సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి బియ్యం, సరుకులు పంపిణీ



**కావలి, జనవరి 23 ప్రభాతవార్త** కావలి పట్టణ వాయునందన ప్రెస్ వీధిలో నివసిస్తున్న దివ్యాంగురాలు మీసాల వెంకట రమణమ్మకు హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు నూతన దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఘనీబాషా మాట్లాడారు. గత కొంతకాలంగా దివ్యాంగురాలు మీసాల వెంకట రమణమ్మ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. దాతల సహకారంతో బియ్యం, నిత్యావసర సరుకులు, నూతన దుస్తులు అందించడం జరిగిందన్నారు. ఆయన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అంచిపాక హజరత్తయ్య, షేక్ చాన్‌బాషా, జాగర్లమూడి సాయిశివ, దాత కొనికి శ్రీకాంత్, మీసాల పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే లక్ష్యం



**వరికుంటపాడు, జనవరి23, ప్రభాతవార్త :** గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యమే లక్ష్యంగా ప్రత్యేక శానిటేషన్ కార్యాక్రమాన్ని చేపట్టినటు వరికుంటపాడు గ్రామ సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ అన్నారు. బుధవారం గ్రామంలో సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కుమార్ దగ్గర ఉండి హరిత రాయబారులు ద్వారా కాలువలో పూడిక, వ్యర్ధ పదార్ధాలను తొలగించారు. జంగంరెడ్డిపల్లి ,కనియంపాడు, ఆంద్రావారి పల్లి గ్రామాల్లో ప్రత్యేక కార్యాక్రమాలు చేపట్టారు. అలాగే కనియంపాడు గ్రామంలో స్మశాన వాటికలో ఉన్న కర్ర తుమ్మ చెట్లను తొలగించి చదును చేసి ,సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**అనుమసముద్రంపేట ,జనవరి23, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు జన్మదిన వడుకలను మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నారా లోకేష్‌బాబు 40సంవత్సరాలు పూర్తిచేసుకొని 41లోకి అడుగుపెడుతున్న యువనాయకుడి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈమేరకు మండలంలోని అన్ని గ్రామాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఏఎస్‌పేటకు హాజరయ్యారు. ఈసందర్భంగా అందరూ కలసి బస్టాండ్ సెంటర్ నుండి దర్గా వరకు ర్యాలీగా బయలుదేరి ప్రపముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ ఖాజా రహమతుల్లా నాయబేరసూల్ వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో కేక్‌కట్‌చేసి అనందోత్సాహాలతో నాయకులు, కార్యకర్తలకు కేకు పంచిపెట్టారు. మండల టిడిపి అధ్యక్షులు అబ్బూరి రమేష్‌నాయుడు మాట్లాడుతూ నారా లోకేష్‌బాబు కు మొదటగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ మొదటిసారిగా మంత్రిగా పనిచేసిన సమయంలోఐటిని అభివృద్ధి చేసిన నాయకుడు అని , పరిశ్రమలు ఎన్నో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత లోకేష్‌కే దక్కుతుందన్నారు. పరిపానలో తాతకు తగ్గ మనవడని లోకేష్‌బాబు ఉన్నత పదవులు చేపట్టాలని, మంచి నాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపిపి దేవరాల హజరత్తయ్య, పులిమి సుధాకర్‌రెడ్డి, వాకిచర్ల వీరప్రతాప్, అల్లంపాటి వెంకటకృష్ణారెడ్డి, సిబివరం, పొనుగోడు సర్పంచ్‌లు లక్ష్మీనరసయ్య, పద్మయ్య, గుంపర్లపాడు మాజీ ఎంపిటిసిసభ్యులు దలువాయి వెంకటేశ్వర్లు, కైపు వెంకటరమణారెడ్డి, చెవుటూరు సురేష్, కంచర్ల శ్రీధర్‌నాయుడు, నజీర్, షఫి, మాలేపాటి చక్రధర్‌నాయుడు, మక్కిన శ్రీహరి, మనోహర్‌నాయుడు, గొల్లప్రోలు మనోజ్, జమాల్, లాహిక్, కలాం , జనసేన పార్టీ మండల అధక్షుల అక్బర్‌బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## గుప్తాపార్కు సెంటర్లో లోకేష్ జన్మదిన వేడుక

**నెల్లూరు జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని గుప్తాపార్కు సెంటర్లో తెలుగుదేశం పార్టీ 47వ డివిజను మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతరావు, ఆ డివిజను ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ ముఖ్యఅతిధిగా రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు పాల్గొని కేకును కట్‌చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత, ఆపార్టీ నేతలు చేస్తున్న అరాచకాలకు ప్రజలు భయభ్రాంతులైయ్యారన్నారు. అలాంటి సమయంలో లోకేష్‌బాబు యువగళం పాదయాత్రను చేపట్టి ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా మీకు నేనున్నానంటూ భరోసా కల్పించాడన్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు కటపాటి రాజ, కల్వకుంట భాస్కర్, ఎనికిపాటి చెంగయ్య, సాధన సరోజనమ్మ, పద్మాబాయి, సిద్ధకళాచారి, అద్దంకి చంద్ర, ఆర్కాట్ శ్రీనివాసులు, కంచి కృష్ణ, సుధా, వెంకటేశ్వర్లు, అబ్దుల్‌రెహమాన్, మురళి, పిల్లా ప్రసాద్, మన్నర్‌స్వామి, కరమల ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకం ఒక చరిత్రే అని , ముఖ్యమంత్రి ఆలోచన నుంచి వచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిదని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ ఫేస్ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ముఖ్యమంత్రి 32 పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, వీటిలో కొన్ని పథకాలను మిగతా రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకున్నారన్నారు. ఒక వైపు రాష్ట్ర లోటు బడ్జెట్‌లో ఉన్నా కరోనా సమయంలోనూ ఏ పథకం కూడా ప్రజలకు ఆపిన దాఖలాలు లేవన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంచి ప్రావీణ్యం కలిగిన వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన వారికి కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ పథకంలో వేలాది రోగాలకు సంబంధించి గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి 25 లక్షల వరకు పెంపుదల చేయడం జరిగిందన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలను ప్రవేశపెట్టి నూతన మార్పుకు శ్రీకారం చుడితే.. ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకు వేసి వైఎస్సార్ హెల్త్ క్లినిక్, 104 , అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించేలా చొరవ తీసుకున్నారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి మేదస్సు నుంచి మరో నూతన పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేద ప్రజలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఏడు రకాల పరీక్షలు స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టారన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆస్పత్రులు ఆశించిన మేర మందులు లేక సక్రమంగా వైద్యులు లేక ఆశించిన మేర వైద్యసేవలు అందేవి కావన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించాలన్న ప్రధాన ఉద్దేశంతో ఇటువంటి పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. మరలా ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించకపోతే ప్రస్తుతం వస్తున్న పరిస్థితి కూడా ఆగిపోయే పరిస్థితి ఉందన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత వంద సంవత్సరాలుగా చుక్కల భూములు కానీ, అసైన్‌మెంట్ భూములు కానీ, భూములకు సర్వే కానీ చేసిన దాఖలాలు లేవన్నారు. అటువంటి భూముల పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవ తీసుకుని రైతుల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలను అందించేందుకు ముఖ్యమంత్రి దృష్టి పెట్టారన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చివేశారన్నారు. ప్రజల ముంగిటికే వినూత్న పథకాలు ప్రవేశపెడుతున్న ఈ ముఖ్యమంత్రికి ప్రజల ఆదరణ మరింత కావాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ పొందాలన్నా.. బ్యాంక్ రుణం పొందాలన్నా జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇస్తేనే లభించేవన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలు పార్టీలకతీతంగా పథకాలు ప్రజల ముంగిటికే వాలుతున్నాయన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డిని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ఎన్నుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మహిళా బ్యాంక్ సీఈవో ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ నిరంజన్‌లు పలు సూచనలు చేశారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష -1లో కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్న 22 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్ ప్రసాద్, మాజీ సర్పంచ్ నెహ్రుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## ఎట్టకేలకు విధులకు హాజరైన అంగన్‌వాడీలు



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో నాలుగు మండలాలకు సంబంధించి గత 43 రోజులుగా ధర్నా కార్యక్రమంలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు మంగళవారం ధర్నాకు ఫుల్‌స్టాప్ చెప్పి విధుల్లోకి చేరేందుకు మంగళవారం ఐసీడీఎస్ కార్యాలయంలో జాయినింగ్ రిపోర్టులు అందజేశారు. ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు మంగళవారం ఉదయం నుంచి క్లస్టర్ వారీగా వచ్చి తమ జాయినింగ్ రిపోర్టులను సీడీపీవో జ్యోతికి అందజేశారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ కోవూరు ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పడుగుపాడు శివాలయం, సాయిబాబా గుడి, దర్గాలో పడుగుపాడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న రోజుల్లో లోకేష్‌బాబు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు సూరిశెట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు విజయ్‌బాబు, మాజీ ఉపసర్పంచ్ ఆదెయ్య, పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు ఉన్నారు.

## ఏఐసిటిఈ నిబంధనలతో డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్ధకం




**నెల్లూరు, జనవరి23 ప్రభాతవార్త-విద్య** బిబిఎ, బిసిఎ కోర్సుల నిర్వహణ విషయంలో ఏఐసిటిఈ తీసుకువచ్చిన నిర్ణయంతో రాష్ట్రంలోని వందల డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్ధకంగా మారనుందని అన్‌ఎయిడెడ్, డిగ్రీ, పిజీ కళాశాలల అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆర్వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక విక్రమసింహపురి యూనివర్శిటీ ఎదుట ఏఐసిటిఈ నిభందలను తక్షణం సడలించాలని డిమాండ్‌చేస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏఐసిటిఈ తీసుకున్న నిర్ణయం వలన బిబిఎ, బిసిఎ కోర్సుల పరిధిని రాష్ట్రాలనుండి తీసి వేసి ఏఐసిటిఈ పరిధిలోకి తీసుకురావటం విచారకరమన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను భేకారు చేసినట్లు అవుతుందన్నారు. అలాగే నూతన నిబంధనల్లో రూరల్ ప్రాంతాల్లో డిగ్రీ కళాశాలలకు 30 సంవత్సరాల అగ్రిమెంట్, 20వేల ఎస్ఎఫ్‌టి విస్తీర్ణం ఉన్న బిల్డింగులు ఉండాలనటం దారుణమన్నారు. ఈనిభందలను తక్షణం రద్దుచేసి కళాశాలల మనుగడకు ఊతం అందించాలని ఆయన కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని యూనివర్శిటీ వైస్‌ఛాన్సిలర్ ఆచార్య సుందరవల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పర్వతరెడ్డి రానా ప్రమోద్‌రెడ్డి, వై.శివసంకేత్, రాజ్‌కుమార్ చౌదరి, మనోహర్, వివిధ డిగ్రీ కళాశాలల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

**కావలి, జనవరి 23 ప్రభాతవార్త** కావలి పట్టణ ట్రంకురోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. మంగళవారం సాయంత్రం పోలీస్ సిబ్బందితో ట్రాఫిక్‌పై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాపార సంస్థల ముందు రోడ్డు మీదకు వస్తున్న వాహనాల్ని నియంత్రించాలన్నారు. షాపు యజమానులే ఆ బాధ్యత చేపట్టాలన్నారు. కావలి ట్రంకు రోడ్డుకు ఇరువైపుల వున్న కాలువలపై పాదచారులు నడిచే చర్యలు చేపడితే



తప్ప ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయగలమని అభిప్రాయం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్, పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా చర్యలు చేపడతామన్నారు. ట్రంకురోడ్డులో ట్రాఫిక్ సమస్య వున్న దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు నడుంబిగించామన్నారు. ఆయన పోలీస్ సిబ్బందితో షాపుల ముందు నిలబడి అడ్డంకులు తొలగించాలని ఆయన ఆదేశించారు. ట్రంకురోడ్డుకు ఇరువైపుల పోలీస్ బృందంతో ట్రాఫిక్‌పై ఉన్నపళంగా దృష్టి సారించడంతో చర్చనీయాంశమైంది. ట్రాఫిక్‌ను పూర్తి స్థాయిలో క్రమబద్ధీకరిస్తారా తూతూ మంత్రంగా వదిలేస్తారా అన్నది వేచిచూడాల్సి వుంది.

## కొత్తగా బాధ్యతలు చేపట్టిన న్యాయమూర్తిని సత్కరించిన న్యాయవాదులు



**కావలి, జనవరి 23 ప్రభాతవార్త** కావలికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎడిషినల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమసిన్హాను మాజీ ఎజిపి, సీనియర్ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. దుశ్శాలువాలతో, పూలమాలలతో, పూలబొకెలతో న్యాయమూర్తిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోట్లూరు శ్రీనివాసులు మాట్లాడారు. కావలి పై కోర్టులో కేసులు అధికంగా పెండింగ్‌లో వున్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. న్యాయమూర్తి విక్రమసిన్హా స్పందించి కేసులు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. న్యాయవాదులు పి.వి.రాఘవరావు, జోసఫ్, కోమలి, అలేఖ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకున్న సియం జగనన్న


**కావలి, జనవరి 23 ప్రభాతవార్త** రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కావలి కాలువను జలదంకి మండల కొత్తపాళెం ఎస్కేప్ వద్ద ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు తాము ఎల్లప్పుడు అండగా వుంటామన్నారు. కొత్తపాళెం ఎస్కేప్ దగ్గర నుండి బోగోలు మండలంలోని ముంగమూరు, కోళ్ళదిన్నె తదితర గ్రామాలకు నీటిని విడుదల చేసే విషయమై కాలువ పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్లడం జరిగిందన్నారు. నీటి సామర్థ్యం ఎలా వుంది, ఎంత నీరు వస్తే ఎస్కేప్ వద్ద నీటిని విడుదల చేసేందుకు అవకాశం వుందన్న విషయాలపై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. రైతుల సమక్షంలో వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ హరినారాయణ్, సోమశిల అధికారులతో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఫోన్లలో మాట్లాడారు. కొత్తపాళెం ఎస్కేప్ వద్ద నుండి నీటిని విడుదల చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గంలోని కావలి, బోగోలు మండలాల రైతులు, ఉదయగిరి నియోజకవర్గంలోని జలదంకి మండల రైతులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష మంచి కార్యక్రమం



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంచి పథకమని, దీనిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేకాధికారి, నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ప్రావీణ్యం కలిగిన వైద్యులు పర్యవేక్షణలో ఈ శిబిరాలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, ప్రజల ముంగిటికే వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఆరోగ్య సిబ్బంది ఈ పథకంపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా తగు చొరవ తీసు కోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన కంటి వైద్య శిబిరం, జనరల్ మెడిసిన్ శిబిరం, మందులు ఇచ్చే శిబిరాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ నిరంజన్, తదితరులు ఉన్నారు.

## పాడి రైతులకు మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** పాడి రైతులకు ప్రభుత్వం విడుదల చేసే పథకాలపై అవగాహన కల్పించడమే కాకుండా అర్హత కలిగిన వారందరికీ ఆ పథకాలు అందేలా పశు వైద్యులు, పశు సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో మంగళవారం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31వ తేది వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను జీవాలకు అందించేలా పశు సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పాడి పశువులకు సంబంధించి పశు ఆరోగ్య సురక్ష కార్డులు వచ్చి ఉన్నాయని, వాటిని పాడి రైతులకు అందించేలా తగు చొరవ తీసుకోవడమే కాకుండా ఆ కార్డులో రైతు పేరు, పశువులకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ కార్డులో పొందుపరిచేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా నాలుగు నెలల నుంచి 8 నెలల వయస్సు గల దూడలకు బ్రూ సెల్లార్స్ వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరుగుతుందని దీనిపై పాడి రైతుల్లో అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పెయ్యదూడల ఉత్పత్తి పథకాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పశు గ్రాస విత్తనాలను 70 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని, వాటిని రైతులు ఉపయోగించుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతులకు అవగాహన పెంచేలా చూడాలన్నారు. ఈ సమీక్షలో పశు వైద్యులు డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ ప్రీతి, ఏహెచ్ సజానరుద్, మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలకు సంబంధించిన పశు సహాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన తిరుపతి ఎంపి

మర్రిపాడు ,జనవరి23,ప్రభాతవార్త : మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి మంగళవారం కలిశారు. తేనీటి విందు అనంతరం ప్రస్తుత రాజకీయ అంశాల గురించి వారు చర్చించారు. గతంలో దివంగత మంత్రి గౌతంరెడ్డి తో తనకున్న సాన్నిహిత్యాన్ని ఎంపి గురుమూర్తి గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఇదే సంక్షేమ పాలన కొనసాగేలా అందరం సమిష్టిగా కృషి చేద్దామన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన గీతాంజలి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ జేఎన్‌టీయూ అనంతపూర్ పరిధిలో మహారాష్ట్ర నాశిక్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్‌లో కేవలం ఇద్దరు మాత్రమే అవకాశం వచ్చిందని, అందులో తమ కళాశాల ఫైనల్ ఇయర్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి ఎన్ఎస్ఎస్ వలంటీర్ ఎస్. సాయి కార్తికేయ తమ కళాశాలకు ప్రాతినిథ్యం వహించారన్నారు. అదేవిధంగా హైదరాబాద్, ఎంఎల్ఆర్ఐటీలో నిర్వహించిన జాతీయ స్థాయి ఇంటిగ్రేషన్ క్యాంపులో తమ కళాశాలలో ఫైనల్ ఇయర్ ఈసీఈ చదువుతున్న బి. నిరీహ అనే విద్యార్థిని పాల్గొన్నారన్నారు. తమ కళాశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక సామాజిక అంశాలను ఎన్ఎస్ఎస్ ద్వారా వెలికి తీసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, కళాశాల ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ యు. పెంచల్‌రెడ్డి, సివిల్ విభాగాధిపతి పి. ఉమా సాయికృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

## నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ



**నెల్లూరు అర్బన్,జనవరి23,ప్రభాతవార్త** జడ్‌పీ కార్యాలయంలో ఏ.పీ పంచాయతీ రాజ్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 2024నూతన సంతవత్సర డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,జిల్లా ప్రజా పరిషత్ సీఈవో బి.చిరంజీవి చేతుల మీదుగా జిల్లా ఏ.పీ పంచాయతీ రాజ్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు,నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు లోకేష్ అవసరం ఉంది



**నెల్లూరు జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రభవిష్యత్తు, యువత భవిష్యత్తు బాగుండాలన్నా టీడీపీ మాజీమంత్రి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ పేర్కొనాడు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి ప్రట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, షేక్ అబ్దుల్ అజీజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భారీకేకును కట్‌చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు. పలువురు దివ్యాంగులకు బ్యాలరీ ట్రైసైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడైన లోకేష్ పాదయాత్రని ప్రారంభించి విశాఖపట్నం వరకు అనేక గ్రామాలు తిరిగి ప్రజల సమస్యల్ని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకున్నాడన్నారు. పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పంచాయతీలను ఎంతో అభివృద్ధి చేశాడన్నారు. వైసీపీ వచ్చాక పంచాయతీలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. లోకేష్ తాతకి తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడుగా మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. లోకేష్ పుట్టినరోజుని టీడీపీ సభ్యులంతా ఒక పండుగరోజులా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర బాధ్యతలు లోకేష్ పూర్తిస్థాయిలో తీసుకుంటారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమాని వ్యక్తంచేశాడు. అనంతరం వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి, అరాచకపాలన సాగుతోందని, దాని నుండి ప్రజల్ని కాపాడాలనే ఉద్ధేశ్యంతో లోకేష్ యువగళం పాదయాత్రని చేపట్టాడన్నారు. రాష్ట్రానికి యువనాయకత్వం అవసరమన్నాడు. లోకేష్ సాధారణ వ్యక్తిలా ప్రజల్లోకి వెళ్ళడం ఆయనకే సాధ్యమన్నాడు. మాజీఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానాయుడు, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, మామిడాల మధు, కె గంగాధర్, పనబాక భూలక్ష్మి, తాళ్ళపాక అనూరాధ, ఆనం రంగమయూర్‌రెడ్డి, కొమారి విజయమ్మ, పొత్తూరి శైలజ, పమ్మిడి రవీంద్రచౌదరి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నన్నేసాహెబ్, శ్రీపతిబాబు, తదితరులు పాల్గొన్నారు.

**రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో** రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకను కేకు కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేశాడు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక యువగళం పేరుతో భారత దేశం అంతా ఒక్కసారిగా ఏపీవైపు చూసేలా చేసిన నాయకుడు లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు వచ్చినా అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకుసాగిన నాయకుడు లోకేష్ అన్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**15వ డివిజన్లో** నగరంలోని 15వ డివిజన్లో టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకుడు పెంచలనాయుడు, కమ్మ కళ్యాణిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొని కేకును కట్‌చేసి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపాడు0. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అరాచకంగా తయారైందని, టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రజలు సుఖ జీవించగలరన్నాడు. ఈ కార్యక్రమంలో అంచూరి శ్రీనివాసులునాయుడు, అంచూరి జానకి, ఆకుల హనుమంతురావు, నాలిశెట్టి శ్రీనివాసులు, బషీర్, నరేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కోరిక తీరనుంది

**నెల్లూరు జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవనుందని, అలాగే నగరంలో నారాయణ గెలవడం ఖాయమని, దీంతో నగర ప్రజలకోరిక నెరబోతోందని టీడీపీ మాజీమంత్రి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు సింధూర పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 45వ డివిజనులోని వెంకటరామాపురం తదితర ప్రాంతాల్లో ఆ మె నాయకులతో కలిసి బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా నారాయణ గెలవడం ఖాయమని ప్రజలే చెప్పడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ కూడా టీడీపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని, నగరం లో భారీమెజార్టీతో నారాయణ గెలవడం తథ్యమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నారాయణ అధికారంలోకి రాగానే నగరంలో పెండింగ్‌లో ఉన్న అన్నిపనులను పూర్తిచేసి, నగరాన్ని స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దుతారన్నారు. అనంతరం ఆమె లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, కార్యదర్శి కృష్ణారావు, పుట్ట అజయ్‌రెడ్డి, ఎద్దు మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రసాభాసాగా జడ్పీలో 7స్థాయి సంఘాల సమావేశాలు



**నెల్లూరు అర్బన్,జనవరి23,ప్రభాతవార్త** జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం స్థాయి సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది.మొత్తం 7స్థాయి సంఘాల సమావేశం ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5.00గంటల వరకు కొనసాగాయి.స్థాయి సంఘాల సమావేశంకు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ,ఏఎస్‌పేట జెడ్పిటిసి సభ్యులు పి.రాజేశ్వరమ్మ అధ్యక్షత వహించారు.స్థాయి సంఘంలో ప్రాణాళిక,ఆర్థిక విషయాల్లో భాగంగా గృహనిర్మాణశాఖ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలతో సమీక్షలో జడ్పీటీసీలు పలు అంశాలు గురించి చర్చించారు.దానికి అధికారులు స్పందించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా చైర్‌పర్సన్ మాట్లాడుతూ 7స్థాయి సంఘాల సమావేశానికి జిల్లాలో గల ప్రభుత్వ విభాగాల అధికారులు హాజరై వారి విభాగానికి సంబంధించి అనేక అంశాలు వాటి ప్రస్తుత ప్రగతి గూర్చి హాజరైన సభ్యులకు వివరించారు.అంశాల వారీగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు వారి విభాగసమాచారం తెలిపారు.చింతరెడ్డపాలెంలో 11కెవి పవర్ లైన్ తెగిపడి,అనుబోలు సునీల్ అనే వ్యక్తి మేజర్‌గా గాయాలుపాలైయ్యాడు,ఆ ప్రమాదంలో వారి కుడిచేయి తీసివవేదయం జరిగింది.ఎస్ఈ ద్వారా వారికి తక్షణ సహాయం రూ.5.లక్షలు అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎస్ఈ,ఏపి ఎస్‌పిడిసిఎల్ వారికి వెంటనే స్పందించిన కిందిస్థాయి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాలెంలో వ్యర్థంగా ఉన్న స్థలం ఇరిగేషన్ ఆధీనంలో ఉన్న గవర్నమెంట్ బిల్డింగ్ కట్టడానికి ఎన్‌ఓసి ఇవ్వాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి,జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,జిల్లా కలెక్టరును కోరగా ఇరిగేషన్ అధికారులకు ఎన్‌ఓసి ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చి 15రోజులు అవుతున్నప్పటికీ డిపిఓతో మాట్లాడి ఎన్‌ఓసి ఇస్తామని ఈఈ చెప్పి ఇంతవరకు ఎన్‌ఓసి ఇవ్వలేదన్నారు. దానికి సంబంధించి ఎందుకు ఇవ్వలేదు,ఎన్ని రోజుల్లో ఇస్తారు అని ప్రశ్నించడం జరిగింది. జిల్లా ప్రజాపరిషత్ సీఈఓ భూపతి చిరంజీవి,జడ్పిటిసిలు,నెల్లూరు,తిరుపతి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**ఉదయగిరి,జనవరి23,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో బహుజన టిచర్స్ అసోసియేషన్ నాయకులు జ్యోతి శ్రీనివాసులు ఎంపిడివో డి.ఈశ్వరమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనవరి 21వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయుల యొక్క దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలు ఉపాధ్యాయ సర్వీస్,ఆర్థిక విద్యా సంబంధిత సమస్యలు జనవరి 21వ తేదీలోపు పరిష్కరించాలని ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియపరిచామని తెలిపారు.కానీ ఇప్పటివరకు ప్రభుత్వం ఏ సమస్యకు కూడా పరిష్కారం దిశగా ప్రయత్నం చేయలేదని,ఇందుకు సంబంధించి తమ నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళాల్సిందిగా అధికారులకు తెలియజేశామని తెలిపారు.ముఖ్యంగా రద్దుచేసిన పాత పెన్షన్ పునరుద్ధరించాలని,11వ పిఆర్‌సి మరియు డిఏ అరియర్స్ 7382కోట్లు వెంటనే చెల్లించాలన్నారు.గత సంవత్సరం ఏప్రిల్ నుండి పెండింగ్‌లో ఉన్న 1000కోట్లకు పైగా పిఎఫ్ లోన్లు,ఫైనల్ పేమెంట్లు,వెంటనే చెల్లించాలన్నారు.తాము నివేదించిన ఏపిజిఎల్ఐ లోన్లు,సరెండర్ లీవల బకాయిలు,4500కోట్లు తక్షణమే విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.



## ఆత్మకూరులో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు,జనవరి23,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఆత్మకూరులో టిడిపి శ్రేణులు, అభిమానులు భారీగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని బిఎ స్ఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేక్‌ను కట్‌చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంతోషంతో బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ జిందాబాద్ నారాలోకేష్ జిందాబాద్ అంటూ సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడపిఇ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గౌస్‌బాషా , విజయభాస్కర్‌రెడ్డి, పులిమి శైలజారెడ్డి, చౌదరి వెంకటయ్య, మంగమ్మ, ఎన్ఆర్ మీరా మొహిద్దీన్, శివారెడ్డి, బుజ్జిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ నారాయణ, టిడిపి కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి క్రియాశీలకంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్ర పార్టీ బలోపేతానికి కార్యకర్తల మనో ధైర్యానికి దోహదపడిందని వచ్చే ఎన్నికల్లో టిడపిఇని గెలిపించుకొని రాష్ట్రాన్ని కాపాడుకుందామన్నారు.



## వెంకట్రావుపల్లిలో ఎమ్మెల్యే విజయీభవ యాత్ర

**ఆత్మకూరు,జనవరి23,ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు వెంకట్రావుపల్లిలో మంగళవారం విజయీభవ యాత్రను కొనసాగించారు. వార్డుకు వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు ఘనస్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టారు. అనంతరం వార్డు పరిధిలోని ప్రతి కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానికులను అప్యాయంగా పలుకరించారు. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి, ఏమైనా సమస్యలున్నాయా అంటూ ఆరా తీస్తూ ముందుకు సాగారు. అనంతరం ప్రచారరథంపై నుంచి ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం వారిని పేదరికం నుండి దూరం చేసే లక్ష్యంతో పనిచేశారని, ప్రతి గ్రామంలో స్వపరిపాలనకు నాంది పలుకుతూ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులను ఇబ్బందులను తొలగించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, విలేజ్‌హెల్త్ క్లినిక్‌లతోపాటు ప్రభుత్వ వైద్యశాలల్లో మార్పులు తీసుకువచ్చి ప్రజలకు వైద్యం మరింత చేరువ చేశారన్నారు. వెంకట్రావుపల్లి సచివాలయం పరిధిలో మౌళిక సదుపాయాల కల్పన కోసం 40లక్షల వరకు నిధులు కేటాయించడం జరిగిందని, సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు , ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, శ్మశానానికి దారి తదితర వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. గడప దాటకుండా సంక్షేమాన్ని అందజేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న పాలన తెచ్చిన వాలంటీర్ వ్యవస్థ, సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలు ప్రజలందరికీ తెలుసన్నారు. ఆ వ్యవస్థలు ప్రజలందరికీ ఎంతటి సేవలందిస్తున్నాయని దేశమంతా తెలుసన్నారు. అలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతుంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని , వారు అధికారంలోకి వస్తే వీటన్నింటిని రద్దుచేసి మళ్ళీ వారి పార్టీ నాయకుల ఇళ్ళకు ప్రజలు పరుగెత్తేలా చేస్తారని, ప్రజలే ఆలోచించి సంక్షేమ ప్రభుత్వాన్ని మరో సారి ఆశీర్వదించాలన్నారు.



## మండల సమావేశం 27న

**వింజమూరు ,జనవరి23,ప్రభాతవార్త :** మండల సర్వసభ్య సమావేశం ఈనెల 27న నిర్వహించబడు తుందని ఎంపిడిఓ రాజేష్‌బాబు తెలిపారు. ఈసమావేశానికి మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారన్నారు. అధ్యక్షుని అనుమతితో ఇతర పనులపై చర్చ జరుగుతుందన్నారు. కావున జడ్పీటిసి సభ్యులు, మండల ఎంపిటిసి సభ్యులు ,సర్పంచ్‌లు, అన్ని మండల శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

## ఎమ్మెల్యే సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్న నాయకులు

**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త** విడవలూరు మండలం రామ చంద్రాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వావిలి రమణయ్య,కాటంగారి సూలారామయ్య, కుమారి నరసింహం, వావిలి కామేశ్వర్ వీరితో పాటు మరో 50 మంది రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ డైరక్టర్ బుచ్చింగారి తిరుపతయ్య ఆధ్వర్యంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో విడవలూరు మండల గౌరవాధ్యక్షులు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, జిల్లా రైతు విభాగం అద్యక్షులు పూండ్ల అచ్యుత్‌రెడ్డి, జడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ రామిరెడ్డి,విజయబానురెడ్డి, గ్రామ నాయకులు, బుచ్చింగారి తిరుపతయ్య, పామంజి జయరామయ్య, వావిలి రమణయ్య, వావిలిగోవిందు, కోందూరు బంగారయ్య, కాటం రామూర్తి, పాల్గోన్నారు.

